నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 04, నవంబర్ 2023 పేజీలు: 04



## ప్రచారంలో దూసుకెళ్తున్న

# మధుయాష్కీ గౌడ్..

### ఎల్‌బీనగర్‌లో జోరు పెంచిన కాంగ్రెస్

- గల్లీ లీడర్ అన్న సుధీర్ రెడ్డి గచ్చిబౌలిలో ఉంటున్నాడు
- ఢిల్లీ లీడర్ అన్న నేను బంజారాహిల్స్ నుంచి వచ్చి హయత్‌నగర్‌లో ఉంటున్న: మాదు యాష్కీ
- ఎల్‌బీనగర్ నియోజకవర్గన్ని ఆదర్శ నియోజకవర్గంగా చేస్తా:మధు యాష్కీ గౌడ్

ఎల్‌బీనగర్, ఫోకస్‌న్యూస్-నవంబర్4

ఎల్బీనగర్ నియోజకవర్గంలోని గడ్డి అన్నారం విక్టోరియా మెమోరియల్ హెూం గ్రౌండ్‌లో మధు యాష్కీ గౌడ్ శుక్రవారం మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ.. "మాది పీపుల్స్ మానిఫెస్టో, మీ సమస్యలే మా మానిఫెస్టో. గెలి చాక మీ సమస్యలన్నీ అప్పటికప్పుడే పరిష్కరిస్తాను, మాయ మాటలు చెప్పడం రాదు. చేయగలిగేది మాత్రమే మిగతా 2లో..

## కాంగ్రెస్‌కు ద్రోహం చేసిన

# సుధీర్‌రెడ్డి..

### చిల్లర రాజకీయాలకు భయపడం

### ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్



ఎల్బీనగర్/ఫోకస్ న్యూస్-నవంబర్ 4:

**కాంగ్రెస్ పార్టీ** కార్యకర్తల రక్త మాంసాల మీద గెలిచిన సుదీర్ రెడ్డి కార్యకర్తలను మోసం చేసి కాంగ్రెస్ కు ద్రోహం చేయడమే కాకుండా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీకి వస్తున్న తనపై దొంగబుద్ధి చూపిస్తూ రౌడీలు, గుండాలచే దొంగసాటు ఫోటోలు, వీడియోలు తీపిస్తు తనను సుధీర్ రెడ్డి బదునాం చేయాలని ప్రయత్నం చేస్తున్నాడని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ ఘాటుగా విమర్శించారు. ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మదుయాష్కీ మిగతా 2లో..

## తండాల తలరాతలు మార్చిన ఘనత

# సీఎం కేసీఆర్‌దే..

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 03:

**తండాల తలరాతలు** మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని, అలాంటి కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని మంత్రి, ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.పాలకుర్తి మండలం దుబ్బ తండా, గుడికుంట తండాల్లో తండా బాట నిర్వహించారు. పార్టీ జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా తండాల్లో వేర్వేరుగా జరిగిన ప్రచార సభలలో మంత్రి మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో గూడాలకు మహర్ధశ పట్టిందన్నారు. నేడు మిగతా 2లో..









# ప్రచారంలో దూసుకెళ్తున్న మధుయాష్కీ గౌడ్..

(మొదటిపేజీ తరువాయి..)

చెప్తాను, చెప్పింది చేస్తాను" అని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో గుండా రాజ్ నడుస్తుందని, దీనికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని అన్నారు. "గల్లీ లీడర్ అన్న సుధీర్ రెడ్డి గచ్చిబౌలిలో ఉంటున్నాడు, ఢిల్లీ లీడర్ అన్న నేను బంజారాహిల్స్ నుంచి హయత్‌నగర్ వచ్చి ఉంటున్నాను. అది నాకున్న కమిట్మెంట్. కరప్షన్, కమిషన్, కబ్జాలు చేసే నీకు నాకు ఉన్న తేడా ఇది" అని ఘాటుగా స్పందించారు. ఢిల్లీ లీడర్ అంటున్నావు కదా, రాష్ట్రం నుండి కేంద్రం దాకా నాకున్న పరిచయాలతో ప్రభుత్వ నిధులే కాకుండా, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా కూడా నియోజకవర్గానికి మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని, రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రానన్ని నిధులు ఎల్బీనగర్ నియోజకవర్గానికి తీసుకువస్తానని, ఎల్బీనగర్‌ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని మధు యాష్కీ గౌడ్ మాటిచ్చారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి వజీర్ ప్రకాష్ గౌడ్,డివిజన్ ప్రెసిడెంట్ బద్దుల వేణుగోపాల్ యాదవ్, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు, కాలనీవాసులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్‌కు ద్రోహం చేసిన సుధీర్‌రెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

మాట్లాడుతూ నేను ఎన్ కౌంటర్‌లకే భయపడలేదు సుధీర్ రెడ్డికి బయపడుతానా అన్నారు. తన చుట్టూ తన కార్యకర్తల చుట్టూ గుండాలతో భయపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాడని తాను ఎవరిని కలుస్తున్న ఏ నాయకున్ని కలుస్తున్న అని దొంగచాటున ఫొటోస్,వీడియోలు తీయిస్తున్నట్లు ఆరోపణలు చేశారు.తాను పుట్టిన ప్రాంతానికి సేవ చేసేందుకు వచ్చానని ఇలాంటి చిల్లర రాజకీయాలకు భయపడనని అన్నారు.నేను గెలిస్తే నాకు రాజకీయ వారసులు లేరని కార్యకర్తలు నా రాజకీయ వారసులన్నారు.తనకు సహకరిస్తున్న జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మల్రెడ్డి రాంరెడ్డి,దర్పల్లి రాజశేఖర్,వజీర్ ప్రకాష్ గౌడ్, జితేందర్ రెడ్డి,గజ్జి భాస్కర్ లకు కృతజ్ఞతలు అని తెలిపారు. ఎల్బీనగర్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కాయమని సుధీర్ రెడ్డి అక్రమాల పుట్ట తొవ్వుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జక్కిడి ప్రభాకర్ రెడ్డి,ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్, మకుటం సదాశివ, లింగాల కిషోర్, బుద్ధ సత్యనారాయణ, గజ్జి శ్రీనివాస్ యాదవ్, రమేష్ నాయక్, మల్లారపు శ్రీనివాస్, సీతారాం, ఎస్కే జానీ పాషా,యోగేశ్వర్ రెడ్డి గజ్జి భాస్కర్ జైపాల్ రెడ్డి కావేరి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి,సుజాత, గజ్జి భాస్కర్,కృపాకర్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, శైలజ రెడ్డి, దేరంగుల కృష్ణ, యువ నాయకులు సామ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



## తండాల తలరాతలు మార్చిన ఘనత
# సీఎం కేసీఆర్‌దే: ఎర్రబెల్లి

(మొదటిపేజీ తరువాయి..)

స్వంతంత్ర పాలన సాగించుకుంటూ గ్రామ పంచాయతీలుగా వెలుగొందుతున్నాయని పేర్కొన్నారు.నాడు 7శాతమే రిజర్వేషన్లు ఉంటే.. నేడు కేసీఆర్ సీఎం అయ్యాక 12శాతానికి రిజర్వేషన్లు పెంచారు. గ్రామాలకు దీటుగా గిరిజన తండాల అభివృద్ధి పరచిన ఘనత మన బీఆర్ఎస్ ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. ఎస్టీలలో వర్గీకరణ చిచ్చుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నాడు. తండాలకు ఓట్ల కోసం వచ్చే ఆ పార్టీ నాయకులను తరిమికొట్టండని పిలుపునిచ్చారు. తెలంగాణకు ముందు రాష్ట్రంలో తండాలు ఎలా ఉండేవి? ఇప్పుడు ఎలా ఉన్నాయో విశ్లేషించుకోవాలి. తమ పరిపాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఇవ్వని హామీలు, తెలంగాణలో కాంగ్రెస్ ఇస్తున్నది. అక్కడ లేనిది ఇక్కడ ఇస్తామంటే నమ్మాలా? ఆ పార్టీ ని నమ్ముకుంటే నట్టేట మునిగినట్లే!. కాంగ్రెస్ వచ్చేది లేదు. ఇచ్చేది లేదు అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను పార్టీని గెలిపించాలన్నారు.

### 3 గంటల కరెంటు కావాలా? 3 పంటల కరెంటు కావాలా?

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్ళీ కష్టాలు తప్పవు అన్నారు. రైతుల నడ్డి విరవడానికి 3 గంటల కరెంటు చాలంటోంది. 24 గంటల కరెంటు కావాలా? 3 గంటల కరెంటు కావాలా? 3 పంటల బిఆర్ ఎస్ కావాలా? ప్రజలు తేల్చుకోవాలి. మన కోసం పాటుపడుతున్న సీఎం కెసిఆర్ కు, నాకు అండగా నిలవాలి. అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. కష్టాల్లో సుఖాల్లో మీతో నేను ఉన్నాను. ఎప్పుడూ ముఖం తెలియని వాళ్ళు మీ దగ్గరకు వస్తున్నారు. ఈ ఎన్నికలు అయిపోతే వెళ్ళిపోతారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లికి తండావాసులు ప్రత్యేకించి మహిళలు సంప్రదాయ పద్ధతుల్లో డప్పు చప్పుళ్ళు, నృత్యాలతో బతుకమ్మలతో ఎదురేగి, కుంకుమ తిలకం దిద్ది, బైక్ ర్యాలీ నిర్వహిస్తూ.... మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. తండా బాటలో ఆయా తండాల ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





# ఎన్నికల సందర్భంగా చెక్ పోస్టుల వద్ద భారీ బందోబస్తు



ఉమ్మడి





- నేటివరకు వాహనాల తనిఖీలలో పట్టుబడ్డ డబ్బు రూ.10లక్షల 50 వేలు
- 73.3 లీటర్ల గుడుంబా, సారా పట్టివేత
- ఉమ్మడి అమ్రాబాద్ మండలంలో 9 లిక్కర్ కేసులు
- 76 బైండోవర్ కేసులు నమోదు
- అమ్రాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆదిరెడ్డి వెల్లడి

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ నవంబర్ 3:** రానున్న ఎన్నికల సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉమ్మడి అమ్రాబాద్ మండల పరిధిలోని దోమల పెంట, మన్ననూర్ చెక్ పాయింట్ దగ్గర భారీ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అమ్రాబాద్ సిఐ ఆదిరెడ్డి తెలిపారు. వాహనాల తనిఖీలు స్టార్టింగ్ సర్వేలయం టీమ్స్, ఫ్లయింగ్ స్కాట్ టీమ్స్, ఇంటర్ స్టేట్ బోర్డర్ టీమ్స్ ల ప్రత్యేక బుందాలను పెట్టడం జరిగిందన్నారు. ఈ ప్రాంతం మీదుగా శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి ఉండడం పట్ల, అదేవిధంగా ప్రధాన మద్దిమడుగు దేవస్థానం ఉండడం పట్ల వాహనాల రాకపోకలు నిత్యం వేల సంఖ్యలో తిరుగుతాయి. అమ్రాబాద్ మండలం పరిధిలో చాలా గ్రామాలు ఉన్నందున మన్ననూరు ఫారెస్ట్ చెక్ పోస్ట్ దగ్గర, దోమల పంటలో చెక్ పాయింట్లను పెట్టడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ నిబంధనలో దృష్టిలో పెట్టుకొని ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీలు చేయడం జరుగుతుందని సీఐ ఆదిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్పెషల్ పోలీస్ బృందాలతో ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలన్నింటిని క్షుణంగా తనిఖీలు చేపట్టారు. నేటి వరకు వాహనాలు తనిఖీ చేయడంలో భాగంగా అమ్రాబాద్ సర్కిల్లో రూ.5 లక్షలు, పదర సర్కిల్లో రూ.2 లక్షలు, ఈగలపంట సర్కిల్లో రూ. 3 లక్షలకు పైబడి డబ్బులతో పట్టుబడ్డారని సి ఐ తెలిపారు. పట్టుబడ్డ డబ్బులు సంబంధిత అధికారులకు అప్పుజెప్పడం జరిగిందన్నారు. అదేవిధంగా 73.3లీటర్ల గుడుంబా సారా పట్టుబడగా, ఉమ్మడి అమ్రాబాద్ మండల పరిధిలోని 9 లిక్కర్ కేసులు నమోదయ్యవన్నారు. మరో 76 బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల రీత్యా దృష్టిలో పెట్టుకొని చెక్ పాయింట్ల నుండి వెళ్లే ప్రతి వాహనాన్ని మా పోలీస్ స్పెషల్ బృందాలతో ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పట్టుపడ్డ వారు ఎంతటి వారైనా చట్టపరంగా ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్, ఈగలపెంట ఎస్ఐలు వీరబాబు, వీరమళ్ళ లతో పాటు మన్ననూరు గ్రామపంచాయతీ సెక్రటరీ భీముడు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ స్పెషల్ పార్టీ బృందం, స్థానిక పోలీసుల బృందం పాల్గొన్నారు.




## అచ్చంపేటలో మొదటి రోజు నామినేషన్ నిల్

- నియోజకవర్గం నుండి 82కు సున్న నామినేషన్లు
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపి రాం

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) చారకొండ వెంకటేష్ నవంబర్ 03:** రాష్ట్ర వ్యాప్తంగా నామినేషన్ల పక్రీయ శుక్రవారం మొదలు కావడం జరిగింది. అచ్చంపేట నియోజక వర్గంలో లోని మొతం నామినేషన్ల 82 దరఖ స్తులు వచ్చాయని అర్డిఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపి రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ ఒకటి కూడా కాలేదని ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా కూడలి నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు అదేవిధంగా ఆర్డీవో కార్యాలయం సమీపం నందు భారీ పోలీసు బస్తు ఏర్పాటు చేయడం జరిగింది. నామినేషన్ ప్రాంతంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకంగా పరిసర ప్రాంతం అంత నిఘా కేంద్రంలో బంధించడం జరిగిందని రిటర్నింగ్ అధికారి గోపి రామ్ తెలిపారు.


## గిరిజన ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన డీటీడీఓ



**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారకొండ వెంకటేశ్ నవంబర్ 03:** అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలను నాగర్ కర్నూలు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని అన్ని పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. పాఠశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కోరారు. వందరోజుల ప్రణాళికను ప్రవేశ పెడుతూ 100 శాతం పాస్ అయ్యేవిధంగా వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అదేవిధంగా యుడోస్ ప్లస్ పోటల్ లో పదో తరగతిలో విద్యార్థుల పేర్లను 100% నమోదు అయ్యేవిధంగా చూడాలని సూచించారు. లెర్నింగ్ డే ప్రోగ్రాంను తప్పనిసరిగా అందరూ ప్రవేశపెట్టాలని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పేరు నమోదు చేసుకొని. బడి బయట ఉన్న విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొవలన్నరు. ఉపాధ్యాయులు హాజరు శాతం తగ్గకుండా గ్రామాలకు వెళ్లి బడిఇడు పిల్లలను పాఠశాలకు రప్పించే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలు బడికి వచ్చే విధంగా ప్రోసాహాన్ని అందించాలని సూచించారు. చాలా రోజుల నుంచి పాఠశాలకు రాని విద్యార్థులను వారి పేరును తొలగించి ప్రస్తుతం ఉన్న విద్యార్థుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అలా చేయనేడల తగు చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. పాఠశాల ప్రాంగణంలోని పరిశుభ్రంగా వుంచాలన్నారు. విద్యార్థుల కోసం వంట పాత్రలను శుభ్రం చేసి వారికి మంచి భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డీఈవో పి. శంకర్ నాయక్, ఎసిఎంఓ తిరుపతయ్య, ప్రధానోపాధ్యాయుడు రామ్ లాల్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులకు ఘన స్వాగతం

- అధ్యక్షులు సంబు వెంకటరమణ



**అమ్రాబాద్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 3:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు మరియు గిరిజన సహకార సంస్థ విశ్రాంతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండూరు వెంకటేశ్వర్లు మన్ననూర్ గ్రామం లోని హరిత హెూటల్ వద్ద డిసిసి విశ్రాంతి ఉద్యోగుల అధ్యక్షులు వెంకటరమణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలే నన్ను గెలిపిస్తాయి

## మానుకోట బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్





**నెల్లికుదురు (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 03:**

నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే నన్ను గెలిపిస్తాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే, మానుకోట బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన బంజర,శ్రీరామగిరి,మదనతుర్తి, రావిరాల గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తూ వస్తున్నానని, ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రైతుబంధు,రైతు బీమా, ఉచిత విద్యుత్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు,కేసీఆర్ కిట్,కల్యాణలక్ష్మి, బీసీ బంధు, మైనార్టీ బందు,తదితర సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతూ కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ ప్రభుత్వంను గెలిపించాలన్నారు. గత రెండు సార్లు ప్రజలు ఆశీర్వదించి నన్ను గెలిపించడం తో ప్రజల ఆశలను వమ్ము చేయకుండా అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు చేశానన్నారు. మిగిలి ఉన్న పనులను సైతం ఈసారి మీ ఆదరణతో గెలవగానే పూర్తి చేసి మరిన్ని కొత్త పనులు చేస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ మాధవి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు భీముడు నాయక్, నాయకులు వెంకటరెడ్డి యాసం రమేష్, కసిరా బోయిన విజయ్ యాదవ్, బాలాజీ నాయక్, చిర్ర యాకాంతం గౌడ్, సుహాసిని కళాధర్ రాజు, కొమ్ము అనిల్ యాదవ్, వెన్నాకుల శ్రీనివాస్, పోరండ్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికలకు సర్వత్రా సంసిద్ధం

■ **జిల్లా ఎన్నికల అధికారి శశాంక**

**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 03:**

ఎన్నికలకు సర్వత్రా సంసిద్ధంగా ఉన్నామని నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ కూడా మొదలుపెట్టడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అన్నారు. ఐడిఓసిలోని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలోని మీడియా సెంటర్లో డి పి ఆర్ ఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాతికేయల సమావేశంలో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నామని ఎన్నికలను పారదర్శకత, జవాబుదారితనం తో నిర్వహిస్తామన్నారు. మూడో తేదీ నుండి పదవ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ నిర్వహిస్తున్నామని ప్రభుత్వ సెలవల్లో నామినేషన్లు ప్రక్రియ ఉండదన్నారు.

జిల్లాలో నాలుగు లక్షల 67 వేల మంది ఓటర్లు ఉన్నట్లు ఓటర్లకు అనుకూలంగా 539 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అక్టోబర్ 31 వరకు మదర్ ఓటర్ రోల్ పూర్తయినట్లు చెప్పారు ఈనెల 10వ తారీఖు వరకు సప్లమెంటరీ రోల్ పూర్తి చేస్తామన్నారు. పోలింగ్ సిబ్బందికి కూడా మొదటి విడతగా అక్టోబర్ 31వ తేదీన నవంబర్ 1వ తేదీన రెండు రోజులు ఎన్నికల పోలింగ్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని సుమారు 1003 ప్రోసైడింగ్ అధికారులు, మరో వెయ్యి మూడు సహాయ ప్రొసైడింగ్ అధికారులకు మొత్తంగా 773 పోలింగ్ స్టేషన్లకు గాను 2006 మందికి మొదటిగా రాండమైజేషన్ పూర్తిచేసుకోవటం జరిగిందని ఈనెల 15 తర్వాత రెండవ రాండమైజేషన్ పూర్తి చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాలకు రాలేక ఓటు వేయలేని పరిస్థితి లో ఉన్న దివ్యాంగులతోపాటు 80 సంవత్సరములు దాటిన వృద్ధులకు కూడా ఇంటి నుండే ఓటు హక్కు కల్పించేందుకు 18, 900 మందికి 12 డి ఫారం ను అందించామన్నారు.




ఎన్నికల ప్రచారంలో భాగంగా 7 ఎస్ ఎస్ టి టీములను ప్రతి నియోజకవర్గంలో 24/7 విధులు నిర్వహించేందుకు సిబ్బందిని కేటాయించడం జరిగిందన్నారు. వాహనాలకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని జిపిఎస్ కు లింక్ చేసి పర్యవేక్షిస్తున్నట్లు తెలియజేశారు ఎన్నికల నిబంధనలను తప్పక పాటించాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా 29 ఫిర్యాదులు స్వీకరించి 18 పరిష్కరించామని 11 ఫిర్యాదులు తగిన ఆధారాలు లేకపోవడంతో తొలగించడం జరిగిందన్నారు 18 ఫిర్యాదులలో 8 ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. నవంబర్ 30వ తేదీ ఐదు గంటలకు ముందుగా 48 గంటలు అనగా 28వ తేదీ సాయంత్రం ఐదు గంట ల నుండి ప్రచారాన్ని నిలుపుదల చేయాలన్నారు. లేనిచో ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

డోర్నకల్ 89
మహబూబాబాద్ 84

శాతాలతో గతంలో ఓటింగ్ నమోదు కాగా జిల్లాలో 86% ఓటింగ్ నమోదై ఉందన్నారు. పట్టణ ప్రాంతంలో తక్కువగా నమోదు కావడం గ్రామీణ ప్రాంతంలో ఎక్కువగా పోలింగ్ నమోదు అవ్వడం తగు కారణాలను కూడా విశ్లేషించడం జరిగిందన్నారు స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి ఓటర్ నమోదుకు చర్యలు తీసుకున్నామని అదేవిధంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు కూడా చైతన్య పరుస్తామన్నారు. జిల్లాలో వనరల బుల్ సమస్యాత్మకంగా ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని క్రిటికల్ పోలింగ్ స్టేషన్లకు తక్షణం చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలియజేశారు.

ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీలో భాగంగా 87 వేల కార్డులకు గాను 69 వేలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. 18 వేలకు సంబంధించి కార్డులు ప్రింట్ అవుతున్నాయని, వెంటనే పంపిణీ చేస్తామన్నారు.

అనంతరం ఎన్నికల పోలింగ్ విధానాన్ని, ఓటర్ చైతన్యం కొరకు ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. పాత్రికేయులకు ఓటు హక్కు బాధ్యతగా వినియోగించుకోవాలని తెలియజేసే బ్యాడ్జి లను పంపిణీ చేశారు. అదరపు కలెక్టర్ డేవిడ్ ఎం సి ఎం సి కమిటీ మోడల్ అధికారి సురేష్, పశుసంవర్ధక శాఖ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 03:**

మండలంలోని వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం ఇంఛార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మొగుళ్ళ లింగన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండాల వెంకన్న ల అధ్వర్యంలో బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేపట్టి గడప గడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు జాన్సమ్మ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ఇంటిఇంటికి ప్రచారం చేస్తూ రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ అభ్యర్థిని యశస్వినీ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఉషా,మండల ఉపాధ్యక్షురాలు శీలం హరిత, గ్రామ మహిళ అధ్యక్షురాలు బొలగాని సోమలక్ష్మి, వార్డు సభ్యులు రాయి పెల్లి పద్మ నారాయణ, యూత్ అధ్యక్షుడు మద్దెల సురేష్ నాయకులు తోలుపునూరి వెంకన్న,బానోత్ హుస్సేన్,బానిత్ వెంకన్న, తోనుపునూరి రాజు, గుడిల శీను తదితరులు పాల్గొన్నారు.

